THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1924 101966 సంపాదకుడు ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd No H 93

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
సింగిల్ కాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా స్వీకరించబడదు.

సంపుటి: 19 సంచిక: 83 ** హైదరాబాదు, గురువారం 31-3-1960 ** 4 పేజీలు 7 పైసలు

రాజ్యసభ ఉపాధ్యక్షతకు శ్రీమతి అల్వా అభ్యర్థిత్వం

న్యూఢిల్లీ, మార్చి 30

రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ పదవికి కమ్యూనిస్టేతర అభ్యర్థిగా శ్రీమతి వయొలెట్ అల్వాను కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గము నేడు ఎన్నిక చేసింది. ఈ పదవికి ఎన్నిక ఏప్రిల్ 7న జరుగుతుంది. శ్రీమతి అల్వా 1932 నుండి రాజ్యసభ ఉపాధ్యక్షురాలుగా ఉన్నారు. నేటి ఈసమావేశానికి హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా అధ్యక్షత వహించారు. దేశములో శాంతి భద్రతల పరిస్థితి కూడా సమీక్షించబడింది.

భారత ప్రజల కృషికి అమెరికా సహాయ సహకారాలు

ప్రెసిడెంట్ జాన్సన్ హామీ

రెండురోజుల చర్చల అనంతరం అమెరికన్-భారత నాయకుల సంయుక్త ప్రకటన

వాషింగ్టన్, మార్చి 30

భారతదేశంలోని ఆహార కొరత సమస్యను ఎదుర్కొడానికి అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న కృషికి అమెరికా సహకరిస్తూ వుండగలదని ప్రెసిడెంట్ జాన్సన్ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి హామీ ఇచ్చారు.

వందురోజులనుండి అమెరికా భారతదేశాల అధినేతల మధ్య జరుగుతున్న చర్చల సమాప్తి తర్వాత గత రాత్రి వెలువడిన సంయుక్త ప్రకటనలో ప్రెసిడెంట్ జాన్సన్ హామీ ఇచ్చారు. ఈ అమెరికా సహాయ-సహకారాలకు కాంగ్రెస్ ఆమోదం పొందడానికి తాను ప్రత్యేకించి సందేశాన్ని పంపగలనని జాన్సన్ పేర్కొన్నారు.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అంతర్గతంగా తమతమ స్థాయిని పెంపొందించడానికి భారత ప్రజలు జరుపుతున్న సామూహిక కృషికి ప్రపంచ క్షామంకు తదితర సంస్థల ద్వారా అమెరికా తన సహాయాన్ని అందజేస్తూ వుండగలదని జాన్సన్ పునరుద్ఘాటించారు.

ప్రెసిడెంటు జాన్సన్, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీలమధ్య జరిగిన చివరి స్థాయి సంభాషణల తర్వాత వెంటనే వెలువడిన సంయుక్త ప్రకటన ఇంకా ఈ క్రింది వివరాలను వెల్లడిస్తున్నది.

ప్రపంచ వ్యాప్తంగానే పర్యవసించిన కాటక పరిస్థితుల దృష్ట్యా మానవాళి క్షేమంకోసం అన్నిదేశాలు కృషి జరపాలని ఉభయదేశాల అధినేతలు ఇక్కడ నొక్కి చెప్పారు.

భారత ఆర్థికాభివృద్ధి ప్రణాళికలకు అమెరికా సహాయం కొనసాగింపు, వర్తమాన ఆహార కొరతను ఎదుర్కొడానికి వెంటనే చేయవలసిన ధాన్య సహాయం, భారత-అమెరికాల స్నేహపూర్వక వృద్ధికి జరుగవలసిన కృషిని పేర్కొంటున్న అంశాలు ఈ సంయుక్త ప్రకటనలో ప్రధానమైనవి.

తాష్కెంటు ఒప్పందం

"తాష్కెంట్ ఒప్పంద"పల్ల తీర్పడిన మహత్తర్వాన వాతావరణం వృద్ధి చెందాలని, ఆ దిశలో మరింత కృషి కొనసాగవలసిన అవసరాన్ని కూడా పేర్కొన్నారు.

భారత ఉపఖండంలో శాంతి స్థాపనకు భారత్-పాక్ చేసిన ప్రయత్నాలు ఫలించకపోయినందుకు వారి జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపైన ఉభయులు శ్రద్ధవహించడం మంచిదని కూడా ప్రకటన అభ్యర్థించింది.

ఇటీవల పాకిస్తాన్ అధ్యక్షులు తాష్కెంటు ఒప్పందాన్ని గురించి ఇచ్చిన వివరణ ఫలితంగా ఉత్పన్నమైన పరిణామాలు ప్రెసిడెంటు జాన్సన్ పైఅంశాన్ని పేర్కొనడం గమనార్హమని పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికా ఇండియా సహాయార్థం వెంటనే 160 నుండి 170 లక్షల టన్నుల గోధుమను నౌకలలో పంపించవచ్చని కూడా పరిశీలకులు సూచిస్తున్నారు ఈ మొత్తం గోధుమ సహాయానికి జాన్సన్ కాంగ్రెస్ ఆమోదం కోసం సందేశం పంపవచ్చని సదస్సులు కూడా చివరన్నవన్నాయి.

భారతదేశంలో ఈ సంవత్సరం మొత్తం 100 నుండి 120 లక్షల టన్నుల ధాన్యం కొరత వస్తుందే నూతనవలుగాన్నాయని భారత ప్రతినిధి ఒకరు చెప్పారు.

వియత్నాం సమస్యపట్ల జాన్సన్ తమ విధానాలను స్పష్టీకరించారని, భారతదేశం వియత్నాంలో శాంతి స్థాపనకోసం జరుగవలసిన ప్రయత్నాలను కొనసాగించాలని సంయుక్త ప్రకటన వెల్లడిస్తున్నది.

కమ్యూనిస్టు చైనా తెచ్చిరింపులవల్ల భారతదేశపు ప్రాదేశిక సమైక్యతకు ఏర్పడిన సమస్యపట్ల జాన్సన్ తమ విధానాలను స్పష్టీకరించారని, భారతదేశం వియత్నాంలో శాంతి స్థాపనకోసం జరుగవలసిన ప్రయత్నాలను కొనసాగించాలని సంయుక్త ప్రకటన తెలుపుతున్నది.

చైనా దురాక్రమణ విధానాలు ఆసియాలోనే శాంతికి ముప్పును తలపెడుతున్నవని ఉభయ దేశాల నాయకులు అంగీకరించారు.

భారతవర్గాల సంతృప్తి

భారతదేశాని అమెరికా సహాయం కొనసాగింపు, అత్యవసరంగా ధాన్యాల సరఫరాచేసేందుకుహామీ, జాన్సన్ పట్ల తృప్తి ప్రకటించి ఇప్పటి 20వ భద్రతామండలిసమావేశం తీర్మానం ప్రకటితే పోవడం భారత ప్రధాని సాధించిన విజయాలని భారతీయ వర్గాలు సంతృప్తిని వెల్లడిస్తున్నాయి.

చైనా, పాకిస్తాన్‌లకు ఇందిర జవాబు

సోవియట్ మాట్లాడే చైనా ప్రమాదానికి ఆసియా ప్రతిపాదిస్తున్న ప్రత్యామ్నాయ మార్గం జాగరూకతగలదని, చైనా సిద్ధాంతాలు ఆసియాను కలతపెట్టే ప్రయత్నాలు ఈ సోవియట్ ఆచరణవల్ల నేతగ్నంగాలగవనినన్నక్కడ భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటించారు.

అమెరికన్ నేషనల్ ప్రెస్క్లబ్ వారు భారత ప్రధాని గౌరవార్థము చేసిన విందులో వారు ప్రసంగిస్తూ పై అంశము వెల్లడించారు. ఈప్రెస్ క్లబ్ చరిత్రలో ఒక మహిళ ప్రసంగించడం తొలిసారి కావడమువల్ల, శ్రీమతి ఇందిరాగాంధి ఎంతో ఆసక్తితో సమతతో సమాధానాలు ఇవ్వడము అమెరికన్ పత్రికావిలేఖరుల అభిమానాన్ని చూరగొనేటట్టు చేశాయి. ఈ విందుకు ఎక్కువ రానంతగా అధిక సంఖ్యలో విలేఖరులు హాజరైనారు. శ్రీమతి ఇందిర ప్రసంగము మధ్యలో పలుమార్లు ఈ విలేఖరులు హర్షధ్వానాలు చేశారు.

భారత ప్రజాస్వామిక ప్రభుత్వ సుస్థిరత ప్రపంచానికే అవసరమైన మహాసమస్య అని, ప్రపంచశాంతికి భారతదేశ సౌభాగ్యము దోహదము చేయగలదని, దారిద్ర్యానికి విరుద్ధముగా భారతదేశం తన పోరాటాన్ని కొనసాగించడానికి కృత నిశ్చయురాలై ఉందని శ్రీమతి ఇందిరాగాంధి వక్కాణించారు.

భారత ప్రధాని ఇటీవల పాక్ పెసిడెంట్ చేసిన ప్రసంగాల ప్రస్తావన తెస్తూ పాక్ ధోరణిపట్ల విచారము వ్యక్తము చేశారు. భారత-పాక్‌ల మధ్య సఖీభావాన్ని భగ్నముచేయాలని చైనా యత్నిస్తున్నదని ఆమె ఆలోచించారు

భారత దేశములో ప్రస్తుతము ఏర్పడుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ఆహార కొరత తదితర సమస్యలు ఉన్నంత మాత్రాన నిరాశపడవలసిన అవసరం లేదని వారు విశ్వాసాన్ని వ్యక్తము చేశారు.

అసంతృప్తికరంగా ఉన్న ఆర్.టి.సి., విద్యుచ్ఛక్తి బోర్డుల పని విధానం

ఉన్నతాధికార దర్యాప్తు సంఘాన్ని నియమించాలని పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ సూచన

హైదరాబాదు, మార్చి 30

రోడ్డు రవాణా కార్పొరేషన్, విద్యుచ్ఛక్తి బోర్డు పని విధానాన్ని సాకల్యముగా విచారించుటకు దర్యాప్తు సంఘాలను నియమించాలని పబ్లికు ఎకౌంట్సు కమిటీ సూచించింది.

పబ్లికు ఎకౌంట్స్ కమిటీ శాసన సభకు నేడు తమ రిపోర్టును సమర్పించింది ఈ కమిటీ మిత్రవారు కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీ పిల్లల మర్రి వెంకటేశ్వర్లు అధ్యక్షులుగా ఉన్నారు.

కొనిపోయే బస్సుల సంఖ్య క్రమంగా అధికమవుతుందని ఈ రిపోర్టులో పేర్కొనబడింది, 1958-59వ సంవత్సరంలో ఇట్టి బస్సులు 18 79 శాతము వుండేవని 1962-63 కు వీటి సంఖ్య 18.78 శాతానికి పెరిగిందని రిపోర్టు వివరించింది.

ఒక్క గ్రామము ఇతరంతో బస్సు నడుపవగలయారం క్రమంగా తగ్గుతున్నదని అలాగే పైర్లు జరుగుదల అధికమైనదని, దారి మధ్యలో చెడే బస్సుల సంఖ్య అధికమైందని రిపోర్టు పేర్కొన్నది.

1960-61 లో కార్పొరేషను నికరాదాయం 44.54లక్షల రూపాయలు 1962-63వసంవత్సరానికిది సు 28,94 లక్షల రూపాయలకు పడిపోయిందని కూడా రిపోర్టు వెల్లడించింది.

కాలం తీసిన బస్సుల వాడకము, బస్సులను ఓవర్ హాలుచేసే అవకాశాలు సరిగా లేకపోవటం, మోటారు సరుకు పెరుగుదల, విడిభాగాలకొరత, 1958 తర్వాత బస్సు ఛార్జీలు పెంచకపోవటము కార్పొరేషను ఆదాయం తగ్గుదలకు కారణమని సంస్థ చైర్మన్ చెప్పారు.

కార్పొరేషను పనిచేస్తున్న పద్ధతి చాలా అసంతృప్తికరంగా ఉన్నదని అధ్యక్షులు అతిసామాన్యపు వివరణతమను సంతృప్తి పరచలేదని రిపోర్టులో పేర్కొనబడింది.

సంస్థను అభివృద్ధి చేయుటకుఎంతో అవకాశం ఉన్నది కనుక ప్రత్యేకమిటీని నియమించి దర్యాప్తు జరిపించాలని పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ సూచించింది.

విద్యుచ్ఛక్తి సమయ దారులనుండి విద్యుచ్ఛక్తి బోర్డుకు రావలసినవున్నదు. 1 48 కోట్లకు పెరుగుతుందని, ఇలా బకాయిలు సమయదారులలో ప్రభుత్వానికి చెందిన పారిశ్రామిక సంస్థలు కూడా వున్నవంటూ నిజాం చక్కెర ఫ్యాక్టరీ వారు 8 లక్షల రూపాయలు బకాయిలుపడినట్లు పబ్లిక్ ఎకౌంట్సు కమిటీ ఉదహరించింది.

విద్యుత్సరఫరాలో కరెంటు వృథా అవుతున్నదనీ దొంగతనముగా కరెంటును కొందరు వాడు కొంటున్నారనీ కూడా పేర్కొనబడింది.

ఈపరిస్థితుల దృష్ట్యా విద్యుచ్ఛక్తి బోర్డు పరిస్థితిని విచారణకు ప్రత్యేక ఉన్నతాధికార దర్యాప్తు సంఘాన్ని నియమించాలని కమిటీ వారు సూచించారు

గమనిక

నేడు శ్రీరామనవమి సందర్భముగా మా కార్యాలయానికి సెలవు. కావున రేపటి పత్రిక వెలువడదని పాఠకులు గమనించ ప్రార్థన.

ఇట్లు
మేనేజరు
గోలకొండ పత్రిక

పబ్లిక్ ఎకౌంట్సుకమిటీకి శ్రీ పిల్లల మర్రి ఎన్నిక

హైదరాబాద్, మార్చి 30

పబ్లిక్ ఎకౌంట్సు కమిటీకి, శాసన సభలో ప్రతిపక్ష నాయకులు శ్రీపిల్లల మర్రి వెంకటేశ్వర్లు, ఎస్టిమేట్సు కమిటీ డా॥ టి. వి. యస్ చలపతిరావు అధ్యక్షులుగా ఎన్నికైనట్లు నేడు శాసనసభలో డిప్యూటీ స్పీకరు శ్రీ సాయిక్ ప్రకటించారు.

అగ్ని ప్రమాదంలో ఇద్దరు మృతి

హైదరాబాద్, మార్చి 30

విశాఖపట్టణంజిల్లా ఎలమంచిలి గ్రామములో నిన్న అగ్ని ప్రమాదము జరిగి ఇద్దరు నశించగా దహింపబడినారు. నాలుగువందలఇండ్లు కాలిపోయాయి

లను అచటికి వెళ్లనీయ మన్నారు.

వామా సరిహద్దు ప్రాంతంలోని ఒక గ్రామాన్ని పాకిస్తాన్ సైన్యాలు ఆక్రమించినవన్న వార్త యదార్థం కాదని మంత్రి చెప్పారు.

ఇండియా దాడిచేస్తే పాకిస్తాన్‌కు చైనా అండ

మార్షల్ చెన్ యీ అభయ హస్తం : ఇండియాకు అమెరికా, రష్యాల స్నేహం అభిస్తున్నందుకు ఖుర్షోవ్ వలపోత

లాహోర్, మార్చి 30

పాకిస్తాన్ పై భారతదేశం సాయుధ దురాక్రమణ జరిపితే చైనా అండగా వచ్చి నిలుస్తుందని చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్ యీ చిన్న సాయంత్రం లాహోర్‌లో జరిగిన బహిరంగ సమావేశంలో ప్రకటించగా హాజరైన సుమారు 1) వేలమంది ప్రజలు హర్షధ్వానాలు చేశారు సామ్యవాదం, వలసరాజ్య విధానాలపై సాగిస్తున్న పోరాటం సందర్భంగా చైనా పాకిస్తాన్ ప్రజల మధ్య సుదృఢ స్నేహం నెలకొన్నదని మార్షల్ చెన్ యీ అనగా సరిహద్దులు తెరవాలని కోరారు.

లాహోర్‌లో 17వ శతాబ్దానాటి షాలిమార్ ఉద్యానంలో జరిగిన ఈ బహిరంగసభకు మార్షల్ చెన్ యీ, చైనా అధ్యక్షులు లీషావ్‌చీలు గట్టి రక్షణ ఏర్పాట్లతో కొనిరాబడ్డారు. చైనా పాక్ స్నేహానికి సంతోషసూచకంగా వేలాది బెలూన్లు గాలిలోకి ఎగురవేయబడ్డాయి.

అంతర్జాతీయ రంగంలో చైనాను ఎన్ని రకాల దూషిస్తున్నప్పటికీ ఐక్యరాజ్య సమితిలో చైనా సభ్యత్వం అవసరమని పాకిస్తాన్ బలపరిచినందుకు మార్షల్ చెన్ యీ బహిరంగసభలో మెచ్చుకున్నాడు.

మార్షల్ చెన్ యీ. లీషావ్‌చీలు నేడు బయలుదేరి కరాచీ చేరుకుని అక్కడ కొద్దిసేపు బసచేసి స్వదేశానికి వెళ్లారు. వీరికి సందర్భంగా అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరుగగా అమెరికా సమాచార కార్యాలయానికి పోలీసు కాపలా ఉంచబడింది.

చైనా నాయకులతో స్వల్పకాలిక లేదా దీర్ఘకాలిక సైనిక సహాయపు ఒప్పందాన్ని గురించిన చర్చలేమీ జరుగలేదని విలేఖరులతో మార్షల్ గతరాత్రి పాకిస్తాన్ విదేశాంగ మంత్రి అల్బర్టో భుట్టో తెలియజేశారు అమెరికాతో రాజీ ధోరణి కుదుపబెట్టి చైనాతో స్నేహం పెంచుకోడం ఉండదని పాత్రికేయ విలేఖరుల ప్రశ్నలకు అతడన్నాడు.

గత ఖురాన్‌వారం పాకిస్తాన్ జాతీయ వినోదప్రదర్శనలు జరుగు చైనా టూరిస్టులు జరుగు చైనా మిగ్ 19 ఫైటర్ విమానాలు ప్రదర్శించబడి సందర్శ విశేషాలు పైరిక సహాయాన్ని గురించి ప్రశ్నలు వేశారు. ఇండో-పాక్ యుద్ధసమయంలో అమెరికా ఆయుధ సహాయం నిలిపివేసినాక అవన్నిఇట్టిచైనాసుండి కొన్ని ఆయుధాలు తెప్పించుకోవలసివచ్చింద టూ భుట్టో అమెరికా సుడి కమ్యూనిస్టు దేశాలసుడి భారతదేశానికి సహాయం అందుతుండగా పాకిస్తాన్ ఎందుకు పొందరాదు అని ఎదురు సవాలు వేశాడు. ఇండియా ఆయుధశక్తిని పెంచుకోడాన్నిఒట్టి పాకిస్తాన్ చైనాఆయుధాలు ఇతోధికం సంపాదించడం ఆధారపడి ఉంటుందని భుట్టో అన్నాడు. తాష్కెంట్ ఒప్పందం తర్వాత కూడా ఇండియా ఆయుధ సహాయంకోసం దేశదేశాలూ తిరుగుతున్నదన్నాడు. తాష్కెంట్ ఒప్పందము ఎన్నాళ్ళు పాటించబడుతుందన్న ప్రశ్నకాతడు వ్యాఖ్యాన్ని పాటించడానికి ఇండియా పూనుకున్నంత కాలమూనని జవాబిచ్చాడు పాకిస్తాన్ అమెరికాల మధ్య సంబంధాలన్ని ఇండియా దెబ్బగొట్టిందని భుట్టో ఆరోపించాడు అమెరికా, రష్యాలు రెండిటితో స్నేహపరిచి ఇండియాకు పైపెచ్చు దొరికినది గాని పాకిస్తాన్‌కు ఆ అవకాశం ఇవ్వబడలేదని భుట్టో వాపోయాడు.

పశ్చిమ సరిహద్దున పాకిస్తాన్ చే సరిహద్దుల అతిక్రమణ

రక్షణలను బలపరచుప్రయత్నంలో ఇవి జరిగినట్లు రాజ్యసభలో రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 30

తాష్కెంటు ఒప్పందం జరిగిన తరువాత, పశ్చిమ సరిహద్దు ప్రాంతములో మూడుసార్లు పాకిస్తాన్ సరిహద్దులు నుల్లంఘించినదని రాజ్యసభలో చేసిన రక్షణమంత్రి శ్రీ చవాన్ చెప్పారు తమ సరిహద్దు ప్రాంతంలో రక్షణను బలపరుచుకొను ఉద్దేశంతో పాకిస్తాన్ సరిహద్దులు జరిపి ఉండవచ్చునని అన్నారు.

కాల్పులు మాత్రం తుపందర్భాలలో జరుగలేదని, ఈసరిహద్దులనలపై ప్రభుత్వం ధైర్యాన్ని చెందినదని శ్రీ చవాన్ చెప్పారు.

పాకిస్తాన్ సైనికోద్యోగులకు ఇచ్చిన శలవులను కాన్సిలు చేసినట్లు కూడా సమాచార మందినదని అన్నారు

విమానాలు, టాంకులు పెద్ద యెత్తున ఉత్పత్తిచేయగల శక్తి చైనాకున్నదనీ, కొన్నివందల టాంకులను సహాయసంగా పాకిస్తాన్ కు సప్లయిచేయగల స్థితి కూడా దానికున్నదని రక్షణమంత్రి వివరించారు.

భేంకరన్ ప్రాంతాన్ని కల్లోల ప్రదేశంగా ప్రకటించాం కనుక కొరు సంబంధాలు పరిస్థితిలో వున్నదీ నిస్సందేహంగా రావు చేస్తాయని రక్షణమంత్రి చెప్పారు.

రాజ్యసభలో శ్రీ వాజపాయ్ ప్రభృతులు ప్రవేశపెట్టిన సభ్యుల దృష్టిని కేంద్రీకరించి తీర్మానంపై జరిగిన చర్చసందర్భంలో రక్షణమంత్రి ఈవిషయాలను చెప్పారు.

సైన్యాల ఉపసంహరణ తర్వాత పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో కొనసాగిస్తున్న రక్షణచర్యలను ఎప్పటికప్పుడు రష్యా ప్రభుత్వానికి నివేదిస్తున్నామని రక్షణమంత్రి చెప్పారు

రెండు మూడు పాక్షిక విమానాలను కొన్ని టాంకులను పాకిస్తానుకు ఇచ్చివుండవచ్చునారు

ఆర్. టి. సి. బస్సు ప్రమాదంలో ఒకరి మృతి

19 మందికి గాయాలు

హైదరాబాదు మార్చి 30

తిరుపూరు సమీపంలో ఆర్ టి.సి. బస్సు నిన్న ప్రమాదానికిగురై ఒకరు చనిపోయారు 29 మంది ప్రయాణికులు గాయపడినారు. గుడిపాడ మండి ఈ బస్సు తిరుపతి వెళ్ళుతుండగా మలుపు తిరుగడంలో ఒక చెట్టుకు గుద్దుకున్నది

మంత్రిశ్రీ సిన్హా ఉపన్యాసంపై ప్రతిపక్షాల హక్కుల తీర్మానం

ప్రతిపక్షాలు శాసనసభలలో అల్లరిచేస్తున్నట్లు మంత్రి చేసిన ఆరోపణలకు నిరసన

హైదరాబాదు, మార్చి 30

ఈ మధ్య తెనుగూరులో జరిగిన విహిప్ మహాసభలో ప్రసంగిస్తూ, శాసనసభలలో జరుగుతున్న గందరగోళంపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా చేసిన ప్రసంగంయొక్క శాసన సభలో ప్రతిపక్షాలవారు నేడు నిరసన తెలిపారు.

ఈ విషయంపై శాసనసభలో మిత వాద కమ్యూనిస్టుపక్ష విప్ శ్రీ వంశా సత్యనారాయణ హక్కుల తీర్మానాన్ని ప్రతిపాదించారు.

శాసనసభలోనూ, పార్లమెంటులోనే ఆరాచక సంఘటనలకు కారకులు ప్రతిపక్షాలవారేనని శ్రీ సిన్హా ఆరోపించటం, మాము విహిప్ అయి నప్పటికీ తమను ఆ సమావేశానికి ఆహ్వానించక పోవటాన్ని విరు తీర్మానంలో ఉదహరించారు.

క్రమబద్ధంగా వ్యవహారాన్ని నడుపుతున్న ఆంధ్రశాసనసభకుకూడా మంత్రి ఉపన్యాసం అరాచకతాన్ని ఆపాదిస్తున్నదని. ఇట్టి భావాలనే శ్రీ కామరాజ్ కూడా వ్యక్తం చేశారని. ప్రతిపక్షాలపై ఇట్టి ఆరోపణలు చేయటాన్ని మానాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం అన్నారు.

ఇది హక్కుల కమిటీకి నివేదించుటకు అర్హమైన అంశమని శ్రీ పాలాల గోపాలకృష్ణయ్య అన్నారు.

ఆంధ్రశాసనసభను దృష్టిలో ఉంచుకుని తాముఆరోపణచేయలేదుఅని శ్రీ సిన్హా సభ్యత్తాన్ని ప్రకటిస్తే, తీర్మానాన్ని ఉపసంహరించుకోటామని శ్రీ పిల్లలమర్రి అన్నారు.

ఆంధ్రశాసనసభను దృష్టిలో ఉంచుకొని శ్రీసిన్హా ఈ ఉపన్యాసం చేయలేదు కనుక, ఇది సభ్యుల హక్కులకు భంగం కలిగించటంలేదని వ్యాయశాఖ మంత్రి శ్రీ నరసింహారావు వివరించారు.

ప్రతిపక్ష పార్టీల విహిప్‌లనుమహాసభకు ఆహ్వానించవలసిందిగా వ్యాయశాఖ మంత్రి ముఖ్యమంత్రి సభ్యత్తాన్ని ప్రతిపాదించారు. పొగపాటువల్ల కాంగ్రెసుపార్టీ విహిప్‌లను మాత్రమే పంపటం జరిగిందని వీరు చెప్పారు.

....

తమవారికి మద్రాసు ముఖ్యమంత్రి సలహా

మద్రాసు, మార్చి 30

ఇతర రాష్ట్రాల శాసన సభలు ఆయా శాసనసభల్లో కాంగ్రెస్ ప్రవర్తనలపైన ఆయా శాసనసభా కార్యక్రమాలపైన రిమార్కులు చేయరాదన్న నిర్ణయాన్ని పాటించాలిందిగా ఈరోజు మద్రాసులోనూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం విజ్ఞప్తి చేశారు.

మద్రాసు అసెంబ్లీ రూల్సుపై చర్చ సందర్భంగా ఒక కమిటీ నన్న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా॥ అత్యుణస్వామి మొదలియార్ రిమార్కులపై శాసించిన ప్రకటనను ప్రస్తావించారు. దానిపై శ్రీ భక్తవత్సలం పై సలహా నిచ్చారు.

నేడే మధ్యాహ్నం 12-30 గంటలకు గొప్ప విడుదల

దేశ స్వాతంత్ర్యము కొరకు పోరాడి ప్రాణములర్పించిన వారి గాథ.

మనోజ్‌కుమార్ సమర్పించు

★ షహీద్ ★

★ ★

a manoj kumar presentation

SHAHEED

DIRECTED BY S.RAM SHARMA MUSIC PREM DHAWAN

శ్రీ మనోజ్‌కుమార్, కామినీకౌశల్, నిరూపరాయ్, ప్రాణ్.

దర్శకత్వం: ఎస్. రామ్‌శర్మ సంగీతం: ప్రేమ్‌ధావన్

రాయల్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

రోజూ 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

అటలపమయాలలో అడ్వాన్సు బుకింగ్

నరియు శీరందాజ్ - గుల్బర్గా

—శ్రీ సనీ కార్పొరేషన్ రిలీజ్

వివాహములకు కాత్త సరుకులు

NN CLOTH MERCHANT

నీలకంఠం నర్సములు
బట్టల దుకాణం

ESTD 1914

సుల్తాన్ బజారు, హైదరాబాద్. ఫోన్: 41907

వచ్చే ఐదేళ్ళలో ఆసియా వ్యావసాయిక ఉపన్యాసాలు

ప్రపంచాహార సంస్థతో కలిసి ఢిల్లీ వాళ్ళందరూ ఎకేఫ్‌కు అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 30

వచ్చే ఐదువత్సరాలకు ఆసియా పాంతానికి అవసరమయ్యే వ్యావసాయిక ఉపన్యాసాలు ఎలాగా ఏర్పాటు ప్రపంచాహార సంస్థతో కలిసి ఢిల్లీ వాళ్ళందరూ భారతదేశం మరి ఐదుదేశాలు ఎకేఫ్ సంస్థను కోరాయి.

నిన్న ఎఫ్ఎఫ్ కమిటీ సమావేశంలో ఉపన్యాసగల శిక్షణం ఆమోదించబడింది.

ఆసియాకు అవసరమైన వ్యావసాయిక నిపుణుల్ని పారిశ్రామికాభివృద్ధికి సౌకర్యాలు కలిగించేసామర్థ్యాలు కలిగించేసామర్థ్యాలు యని ఇండియా, ఫిలిప్పీన్స్, థాయిలాండ్, అమెరికాలు కోరినాయి.

ఈక్వెడార్‌లో సైనిక ప్రభుత్వం రద్దు

కాంగ్రెస్ పౌరాధ్యక్షుడుగా ఇండలురు ప్రమాణ స్వీకారం

క్విటో (ఈక్వెడార్), మార్చి 30

ఈక్వెడార్ రాజకీయనాయకులు ఎన్నుకొన్న వివిధ కాంగ్రెస్ అధ్యక్షులు పరిపాలనాధికారాలు అప్పగించిన సైనిక ప్రభుత్వం వైదొలుగుతున్నట్లు ప్రకటించింది. సైనికప్రభుత్వం దేశంలో సమస్యల్ని పరిష్కరించలేకపోయినందున కు రిసనగా గత వారంలో దేశంలో కొట్లాటలు సాగాయి.

మాజీ అధ్యక్షుడు ఖిరిమెటు యొరోని ఇండలురీ ఈక్వెడార్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా ప్రమాణస్వీకారము కావించాడు.

గతవారాన్ని శాంతిగా, సైనిక పాలనా వ్యతిరేక సమావేశాలు ఇండలుగూడు నిరసిగిరించగా అనేకమంది ఎగ్రిగిరి ఎగురుతూ ఎగురుతున్నారు ఇండలుగూడు పేరుగల మాజీ అధ్యక్షుడు డాక్టర్ కామిలో పాన్స్ ఎస్పీరిడ్ ప్రతిపాదించాడు.

గత వారం కొట్లాటల్లో కనీసము తొమ్మిదిమంది అయినా చనిపోయి ఉంటారు.

శ్రీ జయప్రకాశ్ వట్లు నాగవిప్లవ నాయకుల విశ్వాస ప్రకటన

కోహిమా, మార్చి 30

శ్రీజయప్రకాశ్ నారాయణ్‌పట్లు తనకు పూర్తి విశ్వాసం ఉన్నదనీ ఆయన తిరిగి నాగరాష్ట్రశాంతి సంఘములో చేరాలని తాము కోరుతున్నామనీ రహస్య నాగవిప్లవనాయకులు బాప్టిస్టు చర్చి వర్గాలవారికి తెలియజేశారు. శాంతి సంఘాన్ని ఈబాప్టిస్టు చర్చి వర్గమే ఏర్పాటుచేయించింది.

నాగ విప్లవనాయకుల విశ్వాసాన్ని గురించిబాప్టిస్టు చర్చి వర్గంవారు పాట్నాలో ఉన్న శ్రీ జయప్రకాశ్ నారాయణకు తంతిపంపారు.

ఢిల్లీలో ప్రధానితో నాగవిప్లవ నాయకులు ఉపసారిధిరిపే చర్చల్లో శ్రీజయప్రకాశ్ పాల్గొనాలనడంతప్పనిసరి అని కూడా ఆ తంతిలో తెలుపబడింది.

జూలైలో తుంగభద్రాజలాలవరకు నీరు

న్యూఢిల్లీ, మార్చి 30

తుంగభద్రా జలాలపై పేచీలు నిమిత్తం ఈసంవత్సరం జూలైలో నీరు వదులుగలరని యూనియన్ రాష్ట్రాలలో కేంద్ర ఇరిగేషన్ మంత్రి ఫక్రుద్దీన్ అహ్మద్ చెల్లడించారు.

---

24 వ మహత్తర వారం

ప్రతిపాత్రత అత్యంత అనుమానాస్పదముతో చిత్రీకరించిన అనుమానగాధాచిత్రం

ఎన్. ఎస్. సిప్పీ వారి:

గుమ్నామ్

(టిస్టుమన్ కలర్)

(ప్రయోజనులకు మాత్రమే)

తా: నందా, మనోజ్, మహమూద్, ప్రాణ్, ధుమల్, తరుణ్ బోస్, మదన్‌పురి, హెలెన్.

దర్శకత్వం: సంగీతం:

రాజానవాతే శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

రీగల్ - లాలాగూడ

చాంద్ పరాభవ సం॥
చైత్ర శుద్ధ నవమి
ఉ 11-27 పునర్వసు ఉ 9-10
పాన 4-36 మొ: -5 వరకు
శుభాశుభాలు శ్రీరామనవమి
(శాలివాహనశకము: 11-1-1888)
31-3-1966 గురువారము

చాంద్ర పరాభవ సం॥
చైత్ర శుద్ధ దశమి
ఉ 8-57 ఉపరి ఏకాదశి
తె 6-1 పుష్యమి ఉ 7 27
ఉపరి ఆశ్లేష తె 5-18
రాత్ర 7-6 మొ: 8-31 వరకు
స్థిర్త ఏకాదశి
(శాలివాహనశకము: 11-1-1888)
1-4-1966 శుక్రవారము

గోలకొండ పత్రిక

కాపీ నెం 35580

31 మార్చి 1966 గురువారం

పాకిస్తాన్-చైనా ఆయుధ సామగ్రి

—(o)—

లోకసభలో రక్షణ మంత్రిత్వ శాఖపద్దు మీద చర్చ జరుగుచున్న సందర్భములో యిటీవల పాకిస్తాన్‌లో ప్రదర్శింపబడిన చైనా ఆయుధ సామగ్రిని గూర్చి సభ్యులు పలుమారులు ప్రస్తావించినారు. కమ్యూనిస్టు చైనా పాకిస్తాన్ కిచ్చిన మిగ్ విమానాలు, టాంకులను గూర్చి లోకసభలో రక్షణ విషయాల చర్చ సందర్భములో ప్రస్తావన రావడము ఆశ్చర్యకరము కాదు మూడు నెలలు గూడ పూర్తి కాకముందే పాకిస్తాన్ వాలక్షలు తాష్కెంట్ ఒప్పందానికి తిలోదకాలు యివ్వడము కమ్యూనిస్టు చైనా — పాకిస్తాన్‌లు కలిసి తమ బలాన్ని ప్రదర్శించి మనను బెదిరించడానికి ప్రయత్నించడము తీవ్రమైన విషయాలు; చైనా-పాకిస్తాన్‌ల యిటీవలి కుట్రలు మన దేశములో కొంత ఆందోళనను గూడ కలిగించగలవు. విదేశదురాక్రమణ నుండి తనను తాను రక్షించుకొనడానికి పాకిస్తాన్‌కు కమ్యూనిస్టు చైనా సర్వవిధాలా సహాయపడగలదని పాకిస్తాన్‌లో ఏర్పడుచున్న చైనా అధ్యక్షుడు లీషావ్ చీ ప్రకటించినాడు చైనా, పాకిస్తాన్‌ల దృష్టిలో ఉన్న యీ "పదేశము" భారతదేశమే.

కమ్యూనిస్టు చైనా యిటువంటి ఆడంబరపు వాగ్దానాలు చేసిన సందర్భాలు, కమ్యూనిస్టు చైనా నుడియిటువంటి వాగ్దానాలు పొంది భ్రమతో మోసపోయిన దేశాల నిదర్శనాలు అనేకమున్నవి. అగ్నేయాసియాలో కమ్యూనిస్టు చైనాతో చేతులు కలిపిన దేశాల సంగతి, ఆ దేశాల పాలకులకు పట్టిన గతి మన కన్నుల ముందట స్పష్టముగా కనపించుచున్నది. ఆఫ్రికాలో గూడ చాల దేశాలకు కమ్యూనిస్టు చయినా యిటువంటి వాగ్దానాలనే చేసినది; అయితే ఆఫ్రికాలోని దేశాలన్నీ దాదాపుగా, కమ్యూనిస్టు చయినా భ్రమలో నుండి బయటికి రాగలిగినవి. లెబనాన్‌కు పది లక్షల మంది వాలంటీర్లను పంపగలనని, వియత్‌నామ్‌కు తానే స్వయముగా నిలచి పోరాడగలనని చయినా గర్వంతో ప్రకటించినది. కాని లెబనాన్‌లో కమ్యూనిస్టు చయినా వాలంటీరు ఒక్కడు గూడ కనపించలేదు; వియత్‌నామ్‌లో పాల్గొనాలను కోరుతున్నది వియత్‌నామేతే గాని చయినావారు కాదు.

గడచిన సెప్టెంబరు నెలలో పాకిస్తాన్‌కు అండగా నుండకుండ కమ్యూనిస్టు చయినా అల్టిమేటం పంపించినది; ఈ అల్టిమేటంకు సర్వత్ర గల అసంతృప్తి తెలిసినదే పాకిస్తాన్‌లో అమెరికన్ పాటన్ టాంకులను, సాబర్ జెట్టులను అరికట్టగల శక్తిగల కమ్యూనిస్టు చయినా టాంకులకు మిగ్ విమానాలకు అరుగగలదు; యిందులో సందేహము లేదు అయితే పాకిస్తాన్, చయినాలు కలిసి పన్నుతున్న కుట్రలను అమెరికా రష్యాలు వాస్తవిక దృక్పథముతో గమనించవలసిన బాధ్యత ఉన్నది. సోయట్ మిగ్ విమానాలనే చయినా పాకిస్తాన్‌కు దానము చేయనున్నది. అమెరికా మనకు యిచ్చుచున్న ఆయుధాలకు యెన్నో ఆంక్షలను విధించుచున్నది; అందుచేత చయినా, పాకిస్తాన్ లకుట్రలదృష్ట్యా మన పరిస్థితిని రష్యా, అమెరికాలు సరిగా అవగాహన చేసుకోవలసి యుండును. చయినా ఆయుధాలు యే భూభాగము నుండి మన మీద ప్రయోగింపబడినప్పటికిని వాటిని యెదుర్కొనడానికి మనము మన దగ్గరున్న మొత్తము ఆయుధ సంపదను వినియోగించక తప్పదు. ఒక్క మన విషయములోనే అమెరికా తన ఆంక్షలను జ్ఞాపకము చేసుకొనడము యెంతమాత్రము సమంజసము కాదు.

జాతీయ రక్షణ చెల్లింపుపథకం

ఇనూప్లు

న్యూఢిల్లీ, మార్చి 30

జాతీయ రక్షణ చెల్లింపుపథకం క్రింద మార్చి 28వ తేదీనాటికి 4 కోట్ల 29 లక్షలు వసూలైంది. ఒక్క మార్చి నెలలోనే 18.69 లక్షలు చెల్లింపుజరిగింది ఇంత మొత్తం మరే నెలలోనూ వసూలు కాలేదు

....

ఈమేడు ఇండియాకు కెనడానుండి 71 మిలియన్ డాలర్ల సహాయం

ఒట్టావా, మార్చి 30

1965-66 సంవత్సరానికి గాను భారతదేశానికి కెనడా ప్రభుత్వం 71 మిలియన్ డాలర్లు చేటాయించి సహాయం అందజేస్తున్నట్లు కెనడాదేశ కాంగ మంత్రి పాక్ మార్టిన్ నిన్న ఇక్కడ ప్రకటించాడు.

అభివృద్ధి చెందుతున్న దేశాలకు కెనడా సహాయకార్యక్రమం క్రింద ఈ మొత్తం చేటాయించారు.

"ఇండో-సోవియట్ మరింత దృఢతరం"

బ్రెజ్నేవ్ హర్షం: "పాలిట్ బ్యూరో"ను పునరుద్ధరించాలని 23 వ కమ్యూనిస్టు పార్టీ సమావేశంలో ప్రథమ కార్యదర్శి ప్రతిపాదన

మాస్కో, మార్చి 30

భారతదేశంతో సోవియట్ యూనియన్ కు వున్న సంబంధాలు మరింత దృఢతరమైనదని నిన్న ఇక్కడ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్ ఉద్ఘాటించారు

మాస్కోలో జరుగుతున్న 23 వ పార్టీ సమావేశంతో తమ నివేదికను సమర్పిస్తూ పాకిస్తాన్‌తోకూడా సంబంధాలు గొంతు మెరుగుపడ్డాయని, తాష్కెంట్ ఒప్పందాన్ని ప్రోత్సహించిన సోవియట్ ప్రధాని ప్రయత్నాలు సఫలంకాగా సోవియటు ప్రభుత్వం శాంతియుత విదేశాంగ విధానంలో ప్రజలకు వున్న విశ్వాసానికి ఆ ఒప్పందం తార్కాణమని ఆయన పేర్కొన్నారు.

ఆసియా-ఆఫ్రికా ఖండంలోని వివిధ స్వతంత్ర దేశాలతో కూడా రష్యా సంబంధాలు విజయవంతంగా అభివృద్ధిని సూచిస్తున్నాయనీ బ్రెజ్నేవ్ చెప్పారు.

సామ్రాజ్యవాదులు నూతన స్వతంత్ర దేశాలచుట్టూ కుట్రతో కూడుకున్న సాలెగూడును అల్లుతున్నారని, దీనికి ప్రత్యక్ష ఉదాహరణం ఆఫ్రికా ఖండంలో అభివృద్ధి నిరోధకులు పుట్టుకుంటున్న తీరు చూపుతున్నదని ఆయన ఆరోపించారు

పార్టీ కేంద్ర కమిటి, రష్యా ప్రభుత్వం ఆసియాలోని భారత్, పాకిస్తాన్ వంటి పెద్ద దేశాలతో సత్సంబంధాలను వృద్ధిపర్చడానికి శాయశక్తులా కృషి చేస్తున్నదని బ్రెజ్నేవ్ వివరించారు.

పాలిట్ బ్యూరో

మాస్కోలోని క్రెమిలిన్ భవనంలో 23 వ కమ్యూనిస్టు పార్టీ జాతీయ సమావేశంలో బ్రెజ్నేవ్ ప్రసంగిస్తూ స్టాలిన్ కాలంనుండి వున్న కమ్యూనిస్టు పార్టీ ఉన్నత నిర్వాహక సంఘం పాలిట్ బ్యూరోను పునరుద్ధరించడం అవసరమని ప్రతిపాదించారు

స్టాలిన్ మరణానికి కొంతకాలం పూర్వమే 1952 నుండి శాసనవర్గానికి ప్రెసీడియమ్ ఆఫ్ సెంట్రల్ కమిటీ అని వ్యవహరిస్తున్నారు.

ప్రస్తుతం మధ్య కమిటీ సభ్యులు పాలిట్ బ్యూరో అనే నామకరణాన్ని ఈ సమావేశం వెంటనే ఆమోదించవచ్చునని తెలుస్తున్నది.

నిన్న ఉదయం క్రెమిలిన్ భవనంలో పార్టీరంభమైన 23వ జాతీయ కమ్యూనిస్టు సమావేశంలో తొలి సమావేశ దృశ్యాలను టెలివిజన్‌పై చూపారు.

బ్రెజ్నేవ్ ఉపన్యాసం మొదలుకాగానే టెలివిజన్ చిత్రీకరణ కూడా ముగిసింది. ఈ సమావేశానికి విదేశ విలేకరులను ఎవ్వరినీ అనుమతించలేదు. విదేశాలనుండి ఈ సమావేశానికి హాజరైన కమ్యూనిస్టు ప్రతినిధులలో భారత కమ్యూనిస్టు పార్టీ జైన్ యస్ జాంగే వున్నారు.

చైనీస్ ప్రతికల వ్యాఖ్య

కేంద్ర కమ్యూనిస్టు పార్టీ సమావేశాలపై చైనీస్ పత్రికలు వ్యాఖ్యానిస్తూ తొలిన ఉద్దేశించిన పార్టీ సమావేశాలకు పిలుపు ఏమాత్రం పోషకలేదని విమర్శించాయి.

"ది పీపుల్స్ డేలీ"లో పెకింగ్‌లోని కమ్యూనిస్టు పార్టీలోని తైపావర్గం వాయకుడు గ్రిప్పా ప్రచారిన వ్యాసం ప్రకటించింది ఈ వ్యాసం మాస్కో పార్టీ సమావేశాన్ని దుష్యమయమని విమర్శిస్తూలు అవుతున్న ఈ సమావేశం విప్లవకరమైన ప్రతీకర హింసాయుత శక్తులకు విరుద్ధంగా ఆర్థిక అవాంతరాలు విప్లవకరమైన హింసాయుత చర్యలు అవసరమదని కోరుతున్నదని ఆరోపించారు

కమ్యూనిస్టులు పూర్తిగా తుడిచిపెట్టబడగలరని ఈ వ్యాసం నమ్ముతూ వుంది.

స్నేహం

బంగారం కంట్రోల్ ఉత్తర్వు రద్దుకాదు

రాజ్యసభలో ఉపమంత్రి శ్రీభగత్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 30

బంగారం కంట్రోల్ ఉత్తర్వును రద్దుచేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని కేంద్రార్థికశాఖ ఉపమంత్రి శ్రీ బి.ఆర్. భగత్ నేడు రాజ్యసభలో తెలిపారు.

దేశంలో బంగారం ఉత్పత్తి ఎక్కువ లేనందున ప్రజలు క్రమంగా బంగారం నాడకం తగ్గించుకోవడానికి పూనుకోవాలన్నదే కంట్రోల్ ఉత్తర్వుఉద్దేశమని శ్రీభగత్ చెప్పారు.

స్వర్ణకారులకు సహాయంగా ఇవ్వజూపిన 68-64 లో రాష్ట్రాలకు 8.68 కోట్లు, 64-65 లో 4 కోట్లు, 65-66 లో 8.25 కోట్లు ఇవ్వబడ్డాయనీ స్వర్ణకారుల పిల్లలకు విద్యార్థులకు సహాయముగా 25 లక్షలు ఇవ్వబడ్డాయనీ శ్రీభగత్ తెలిపారు.

శ్రీరామ నవమి

— స్వామి కేశవయ్యజీ సందేశం

యావత్ ప్రపంచములోనూ మన భారతదేశం అతి పురాతనమూ, పరమ పవిత్రమూనైనదేశం. ఎప్పటికప్పుడు ఆధర్మాన్నీ, దుర్మార్గాన్నీ రూపుమాపి ధర్మాన్ని ఉద్ధరించేసే న్యాయాన్ని ప్రతిష్ఠించడానికి భగవానుడు అనేక అవతారాలు ఎత్తేసమిత్తం పవిత్రమైన మన ఈ భువి కిరిదినుండి అనేకసార్లు దిగివచ్చాడు. అలాంటి అవతారాల్లో రామావతారం ఒకటి. సూర్యవంశపుడుగా జన్మించి, మానవుడిగానే జీవించి సకల సద్గుణ సంపన్నుడై, ధర్మము మూర్తీభవించినవాడై ధర్మస్వరూపుడైన కారణముగా శ్రీరాముడు పురుషోత్తముడిగా వినుతికెక్కాడు. అతని జన్మ మాత్రంచేతనే భారతదేశం పావనమైంది అటువంటి పవిత్రతమైన యీదేశములో జన్మించడం, రామనామం జారకిమంతమయి నలుదిక్కుల ప్రతిధ్వనించే యీ పరమ పుణ్యభూమిని మనము పుట్టడం - అది నిజంగా మన అదృష్టం, సంగర్వించదగ్గ విషయం.

శ్రీ రాముడు జన్మించిన నవమి శ్రీరామ నవమి పుణ్యదినముగా దేశమంతటా అత్యంత భక్తి ప్రపత్తులతో అనాదిగా గౌరవింపబడుతూ, ఆచరింపబడుతూ వస్తున్నది. అట్టి పవిత్రమైన శ్రీరామనవమి ఉత్సవాన్ని జరుపుకోడానికై యీనాడు మనం ఇక్కడ సమావేశమయ్యాము. ఈ శ్రీరామనవమి ఉత్సవాలను శ్రీ సాయిబాబా భక్త సమాజంవారు నిర్వహించడంలో ఒక ప్రత్యేకత వున్నది ఈ లౌకిక జగత్తులోనికి శ్రీ సాయిబాబా అవతార స్వరూపులైవచ్చిన రోజులలో మనందరి కోసం, కొరకూ శ్రీరామ తారకముగా యీ శ్రీరామనవమిని అత్యంత వైభవంతో, పరమపవిత్రంగా జరుపుతూ ఉండేవారు. శ్రీ సాయిబాబా కాలంనాటినుండికూడా పిర్దీలో ఉత్సవాన్ని మహమ్మదీయులూ, శ్రీరామనవమి ఉత్సవాన్ని హిందువులూ ఆనాడు కలిసే జరుపుకుని హిందూ, మహమ్మదీయ మతసామరస్యానికి ఒక చక్కటి బాట వేశారు.

శ్రీరాముని ఆదర్శంగా భావించి, ఆయన ఘనతను సంస్మరించి గానము చెయ్యడానికి వీలుగా ఈ పవిత్ర దినమునభజనలు, మతప్రసంగాలుఏర్పాటు చేయబడతాయి ఈనాడు మనము చెయ్యవలసినది వర్తమానాలను ఆలకించడం కాదు శ్రీరాముడు మానవులకి అందించిన ఆదర్శాలను మనఃఫలకం మీద నిలుపుకుని, వాటికి కట్టుబడి ఉండేందుకు ప్రయత్నించాలి. అప్పుడే మనకు ముక్తి లభిస్తుంది. కాలగతిలో గొప్పగొప్ప ఋషులు, మహర్షులు అందరూ శ్రీరాముని అడుగుజాడలనే అనుసరించి తరించారు. కలియుగఅవతారపురుషుడిగా మనమంతా పూజించే గాంధీ మహాత్ముడు రామనామం తారక మంత్రంగా భావించింది. శ్రీరాముని ఆదర్శ జీవనాన్నే గాంధీజీ తన పథంగా మలచుకున్నారు. గాంధీజీ లక్షించిన ఆదర్శప్రభుత్వం అంటే రామరాజ్యమే

ఈ నాడు ప్రపంచం మనుగడకే ముప్పు వాటిల్లే పరిస్థితులు నెలకొన్నాయి. అర్థరహితమైన పోటీలు అరాజకమయిన సంఘాలూ - విద్వేషాలూ ప్రపంచములో యీ నాడు చోటు చేసుకున్నాయి. మానవుల కన్నులు అధికారముతో ఐశ్వర్యంతో కామంతో మూసుకుపోయాయి. అక్రమం, అధర్మం అంటే ఈ నాడు ప్రజలు భయపడడం లేదు. మనదేశములో అమాయకంగా వస్తూన్న ఆధ్యాత్మిక విలువలనూ, జీవితములో ఉన్నత విలువలనూ గౌరవం అలక్ష్యము చేసి కాలక్రమేణ మైన, అశాశ్వతమైన ఇహలోక సుఖాలకు మోజు చూపిస్తున్నారు. ధర్మార్థ కామమోక్షాలనే చతుర్విధ పురుషార్థాలనూ, జీవితపు ఆద్యంతాలనూ మర్చిపోతున్న ప్రజలను మన రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ పండితులవారు గట్టిగా హెచ్చరిక చేసి వున్నారు. ఈ సంవత్సరము రిపబ్లిక్ దినోత్సవసమయంలో రేడియో ద్వారా వారు చేసిన ప్రసంగాన్ని ఆలకించే వారి బుద్ధి కుశలత ఎంతటివో తేటతెల్లం కాగలదు.

"మనకి పరిస్థితులను మనం మెరుగుపరిచినప్పటికిన్నీ అత్న వికాసాన్ని అలక్ష్యం చేయడము తగదు అనలుమనిషే మార్పు రావాలి. గర్వమే మనకి ప్రధాన శత్రువు. అదే అతనిలో తమస్సును నింపుతుంది కోరికల్ని పెంచుతుంది, నిరాశను నింపుతుంటున్నాం మనం జాలి, దయ, ప్రేమ ప్రపంచములో మృగ్యమై పోతున్నాయి. హృదయం నిండితో నిండి ఆకాశమంత విశాలముగానూ, సముద్రమంత లోతుగానూ విస్తరిల్లాలి.

"పరమాత్మ ప్రపంచములో నెలకొన్న పరిస్థితుల్ని చూసి మేధావులు మిగుల ఆందోళన చెందుతున్నారు. సంధికాలములో మనం కొట్టుమిట్టాడుతున్నాం. ఏదో ఒకగొప్ప మార్పు రావాలి. ఈ మార్పు అభ్యుదయములోకి మనలను తీసుకొని పోతుందో లేక వెనకటి ఆటవిక జీవనంలోకి లాగివేస్తుందో - అదంతా మనమీదనే, మనం శాస్త్రీయరంగములో సాధించిన అత్యద్భుతమైన విజయాలమీద నేఆధారపడి వుంది.

(మూడవపేజీ చూడుడు)

టెండర్ నోటీస్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ దిగువ బస్‌స్టాండులలో ప్రతి ప్రదేశమున కెదురుగా పేర్కొన్న ప్రకారం గుంటూరు డివిజన్‌లో 1966-67 సంవత్సరమునకు కంటూక్టు పద్ధతిన. స్నాక్స్ బుక్ స్టాల్స్, ఫ్రూట్ స్టాల్స్, పాన్ అండ్ సోడా స్టాల్స్ నడుపుటకు నిర్ణీతఫారములో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వివరములు దిగువ చూపబడినవి.

(1) గుంటూరు	(1) ఫ్రూట్ స్టాల్ (2) సోడా (3) పాన్ (4) బుక్ స్టాల్
(2) నరసరావుపేట	(1) క్యాంటిన్ (2) పాన్ అండ్ సోడా స్టాల్ (3) ఫ్రూట్ స్టాల్
(3) చీరాల	(1) క్యాంటిన్ (2) పాన్, సోడా స్టాల్ (3) ఫ్రూట్ స్టాల్
(4) రేపల్లె	(1) క్యాంటిన్ (2) పాన్, సోడా స్టాల్
(5) మాచెర్ల	(1) క్యాంటిన్ (2) పాన్, సోడా స్టాల్
(6) వినుకొండ	(1) క్యాంటిన్ (2) పాన్, సోడా స్టాల్
(7) ఒంగోలు	(1) క్యాంటిన్ (2) పాన్, సోడా స్టాల్ (3) ఫ్రూట్ స్టాల్

టెండర్ ఫారములు సంబంధించిన డివిజన్ డి. టి. సి/డి.ఎమ్/ ఎస్. టి. సి. నుండి ప్రతి రు. 5/- చెల్లించి పొందవచ్చును. పూర్తి చేసిన టెండర్లు డి.టి.సి. ఆఫీసుకు 10-4-66 లోపు అందజేయవలెను.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో తెడుగా తిరిగినను, లేక వయస్సు దాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా పౌష్టికాహారమైన మందులను తీసుకొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దినము ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్త రోగములను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు సుందులు వలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం॥, సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంటి మేరీస్‌రోడ్, మనోహర్‌టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

పాణ్యం సిమెంట్స్ & మినరల్ ఇండస్ట్రీస్ లి॥

సిమెంట్‌నగర్ P. O. బుగ్గానిపల్లి ఆర్. ఎస్. కర్నూల్ జిల్లా

ప్రభుత్వేతర కొనుగోలుదార్లందరికి

"పిరమిడ్" బ్రాండ్ పోర్టులాండ్ సిమెంట్ 15 టన్నులు అంతకంటె ఎక్కువ కావలసినవారు తమ డిమాండ్లను మాతో రిజిస్టర్ చేసుకొనుటకు దిగువ మార్కెటింగ్ జోన్‌లలో మా బ్రాంచిలను కోరుచున్నాము:

31-3-1966 మొదటి 3 మాసముల ఆఖరుకు పూర్తి వాగన్ లోడ్లతో సప్లయ్ చేసిన సిమెంటు కొరకు ఎఫ్. ఓ. ఆర్. దూరపు ధర మెట్రిక్ టన్నుకు రు. 171-12 మరియు స్థానిక పన్నులు.

రిజిస్ట్రేషన్ కై దరఖాస్తు ఫారములు కర్నూల్ జిల్లా బుగ్గానిపల్లి ఆర్. ఎస్ వయా సిమెంట్‌నగర్ P. O. లోని మా అమ్మకం శాఖనుండి పొందవచ్చును.

మార్కెటింగ్ జోన్

మా ఫ్యాక్టరీయొక్క మార్కెటింగ్ జోన్‌లో రైల్వే స్టేషన్లు కలవియున్నవి

ఆంధ్రప్రదేశ్

1. బుగ్గానిపల్లి - ప్రోద్దాటూరు - గుంతకల్.
2. బుగ్గానిపల్లి - గుంటూరు.
3. ప్రోద్దాటూరు - సికింద్రాబాద్.
4. గుంతకల్ - బళ్ళారి - రాయ్‌దుర్గ్.

మైసూర్ రాష్ట్రం

1. బళ్ళారి - హోస్పేట్.
2. హోస్పేట్ - గుండాలోడ్ - కొత్తూర్.
3. గుండాలోడ్ - సోమవాల్లి.
4. హోస్పేట్ - గడగ్.
5. గుంతకల్ - గుల్బర్గా.

మహారాష్ట్ర స్టేట్

1. జాసర్ - వర్ధా.
2. వర్ధా - వర్లి వైద్యబాధ్ } ప్రభుత్వ సరఫరాలకు మాత్రమే.
3. మక్‌ఖేడ్ - అదిలాబాద్

Pyramid Personifies Permanence

6వ సంయుక్త వారం

ప్రేమ భగవత్స్వరూపం - కాని తన శాశ్వతాత్మీయులతో భగవానుడే ప్రేమను పరిక్షించిన అపూర్వం.

రాజ్యం వారి

శకుంతల

నిర్మాతలు
శ్రీధరరావు..రాజ్యం
దర్శకత్వం
కె. కామేశ్వరరావు B.A

సంగీతం: ఘంటసాల — సంభాషణలు: సముద్రాల

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ హైదరాబాద్ | సాగర్ హైదరాబాద్ | రాజేశ్వర్ నిజాంబాద్

ఆటలు: 1-45, 5-30, 9-15

మరియు రాజరాజేశ్వరి—వరంగల్ రమేష్—నిజామాబాద్

ప్రేక్షకుల కోరికపై తిరిగి బ్రహ్మాండమైన విడుదల

రేపే మ॥ 2-30కు మ్యాటినీతో ప్రారంభం

జకార్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో బహుమతి పొందిన చిత్రం.

రాజ్యం పిక్చర్స్...

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, ఎల్. విజయలక్ష్మి రేలంగి, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

బసంత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

నేడే సా॥ 3-30కు తిరిగి ప్రారంభం

ఎ. వి. సిప్పీస్:

మేరెసనమ్

(ఈస్ట్‌మన్ కలర్)

తా: విస్వజిత్, అపూపరేక్, ప్రాణ్, ముంతాజ్, రాజేంద్రనాథ్

సుభాష్ ముషీరాబాద్ | షీష్‌మహల్ అమీర్‌పేట్

నేడు 3 ఆటలు: 3-30, 6-00, 9-30

రేపటినుండి ఆదివారం వరకు 4 ఆటలు:
ఉ॥ 11-30, 3-30, 6-30, 9-30

శ్రీ "వాసిష్ఠ" అకాలమరణం

విజయవాడ, మార్చి 30

ఆంధ్ర చారిత్రాత్మకనవల "సత్యప్రభ" రచయిత (ప్రస్తుతం విశాలాంధ్ర) ప్రచురణాలయం వారినవద్ద ముద్రణలో వున్నది), శ్రీ. శ్రీ. శ్రీ కావ్యకంఠ గణపతి ముని (దుల ఏకైక పుత్రులునగు శ్రీ "వాసిష్ఠ" (శ్రీ అయల సోమయాజుల మహాదేవ శాస్త్రి) గత 20 వ తేదీ నాడు మధ్యాహ్నం మూడుగంటలకు అకస్మాత్తుగా గుండెపోటువచ్చి స్వర్గస్థులైనారని తెలుపుటకు మిక్కిలి చింతిస్తున్నాం

విజయవంతమైన 12వ సంయుక్త వారం

నేడు చూడండి

అందుతేజము తేజదీప్తిన తెలుగు బిడ్డల వరాన్ని

శ్రీ అనురూపా ఫిల్మ్స్

పల్నాటి యుద్ధము

దర్శకత్వం రామిరెడ్డి
సంగీతం S. రాజేశ్వరరావు

ఈ రోజు మాత్రమే

ప్యాలెస్ - హైదరాబాద్

నేడే ప్రారంభం

రీగల్ - హైదరాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-15, 6-00, 9-30

తదుపరి మార్పు: సెలెక్ట్-బాలానగర్

—పద్మా రిలీజ్

నేటి రాత్రి | నేటి రాత్రి

చాముండి పిక్చర్స్ సమర్పించు:

భక్త కనకదాస

శ్రీ వెంకటేశ్వర మాహాత్మ్యం

(తెలుగు)

భార్యాధ్యక్షుని బహుమతి పొందిన చిత్రం.

తా: కృష్ణకుమారి, రాజ్‌కుమార్, ఉదయకుమార్, కిటా.

నిర్మాత: డి. సదానందం | దర్శకత్వం: వై. ఆర్. స్వామి | సంగీతం: యం. రంగారావు

కమల్ - హైదరాబాద్ | మినర్వా - నిజాంబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-30, 9-30

-శ్రీ శ్రీనివాస ఫిల్మ్స్ రిలీజ్

నేడే సా॥ 2-30 గం॥ విడుదల

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్:

జమీందార్

తా: నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, రేలంగి.

దర్శకత్వం: వి. మధుసూధనరావు | నిర్మాత: టి. కృష్ణమూర్తి

రహత్ మహల్ - ముషీరాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥

నేడే సా॥ 2-30కు పునః ప్రారంభం

7 రోజులు మాత్రమే

నేడే చూడండి!

ఆర్. ఆర్. పిక్చర్స్

రణభేరి

నటీనటులు

యన్. టి. రామారావు * కృష్ణకుమారి

రాజనాల-రమణారెడ్డి-వసంతి-గీతాంజలి

దర్శకుడు: సి. యస్. మూర్తి

నిర్మాత: టి. ఆర్. చక్రవర్తి

మాటలు-పాటలు: ఆత్రేయ

సంగీతం: పెండ్యాల | రాజశ్రీ రిలీజ్

అలంకార్ - నిజాంబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

రాష్ట్ర ప్రభుత్వము గైకొన్న ఓవర్‌డ్రాఫ్టు మొత్తం 35 కోట్లు

హైదరాబాదు, మార్చి 30

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రిజర్వు బ్యాంకును డి పొందిన ఓవర్ డ్రాఫ్టు మొత్తం 35 కోట్లని నేడు రాష్ట్ర శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి తెలియజేశారు.

ఓవర్‌డ్రాఫ్టు గైకొన్న ఆయా మొత్తాల వివరాలు ఇవి: ఆదాయము అంచనాలు గిర్రదురు రు 18 27కోట్లు ఆదనపు ఖర్చులకుగాను రు 6 90 కోట్లు కేంద్రము జారీచేసిన అన్యమైనదురు రు 9.42 కోట్లు పైబడిన సేకరణ పథకాలకయి కేంద్ర సహాయము అందనందున తగ్గుదల వల్ల రు. 11 38 కోట్లు

అంగీకరించబడిన అంచనాలకుమించి వ్యయం ఎదురైనా ఏ మార్పులు చేయరాదని ఆయాశాఖల అధికారులకు ఆదేశాలిచ్చబడ్డాయని కేంద్రము నుండి ఆదనపు సహాయం పొందడానికికూడా ప్రయత్నాలు అనుగుణంగా నున్నాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న కృషి వల్ల 1969 మార్చి ఆఖరుకు ఓవర్ డ్రాఫ్టు మొత్తం 28కోట్లకు తగ్గవచ్చునని రాష్ట్రార్థిక మంత్రి వివరించారు.

లూపుల వాడకం

వైద్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ వచ్చేయేడు (1966 67లో ఉస్మానియా ఆసుపత్రి ఆవరణలో పేయింగ్ రూముల నిర్మాణం చేపట్టబడుతున్నాయని, 1965లో రాష్ట్రంలో 5116 మంది స్త్రీలు లూపులు వాడకము ద్వారా కుటుంబ నియంత్రణకు పూనుకున్నారని మరో ప్రశ్నకాయన తెలిపారు.

సాంఘిక సంక్షేమశాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి వివిధ కార్యక్రమాల నిమిత్తం కేటాయించిన మొత్తంలో 1962-63లో రు 39995, 63-64లో రు 58581లు మిగిలిపోయాయని చెప్పారు.

కంటోన్మెంటులో ఇండ్ల నిర్మాణం మున్సిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ చెంచు రామానాయుడు వొక ప్రశ్నకు జవాబిస్తూ కంటోన్మెంటు ప్రాంతములో ప్రవేశపెట్టిన సివిల్ ప్రాంతాలలో తప్ప ఇతరచోట్ల ప్రైవేటు భవనాలు సొంతస్థలాలలో నిర్మించుకోడానికి కూడా అనుమతి లేదనీ ఇందుకు అనుమతిస్తూ నిషేధం తొలగించగల అధికారం పూనాలోని దక్షిణ కమాండ్ సైనికాధికారికి మాత్రమే ఉందనీ కంటోన్మెంటులోని ప్రైవేటు భవనాలవారుకూడా కంటోన్మెంటు బోర్డుకు ఆస్తిపన్ను చెల్లించడంలేదనీ చెప్పారు.

నాల్గో ప్రణాళికలో 35 లక్షల టన్నుల దాకా ఉక్కు కొరత

కేంద్ర ఉపమంత్రి శ్రీ సేథి వివరణ

ఇండోర్, మార్చి 30

దేశంలోని ఉక్కు కర్మాగారాల విస్తరణ పథకాలు ఎంత అమలుచేసినా నాల్గో ప్రణాళికా కాలములో 30-35 లక్షల టన్నుల ఉక్కు కనీసం తక్కువవుతుందని కేంద్ర ఇనుము ఉక్కు పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ పి. సి. సేథి తెలియజేశారు.

రష్యా సహాయంతో భిలాయిలో ఏర్పాటవుతున్న వాల్గో ఉక్కు కర్మాగారం ఉత్పత్తి ప్రారంభిస్తే ఈ లోటు 18 మిలియన్ టన్నులకు తగ్గుతుందని శ్రీ సేథి విలేకరుల గోష్ఠిలో చెప్పడించారు.

వాల్గో ప్రణాళికా కాలంలో దేశానికి 15-16 మిలియన్ టన్నుల ఉక్కు అవసరమవుతుందని భావిస్తుండగా ఉత్పత్తిమాత్రం 12 మిలియన్ టన్నుల దాకా ఉండగలదని అంచనా వేస్తున్నారు. వాల్గో ప్రణాళికలో కొలాయి కర్మాగారం ఉత్పత్తిని మూడు మిలియన్ టన్నులకు పెంచబడుతుంది.

హైద్రాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికలు

హైదరాబాదు, మార్చి 30

హైదరాబాదు వ్యవసాయ మార్కెట్ సంఘానికి ఈక్రింది వర్తక ప్రతినిధులు ఎన్నికయినారు:

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త (చందాయనగుట్ట), శ్రీ సత్యనారాయణగుప్త, శ్రీ వై. లింగారెడ్డి (హైదరాబాదు మార్కెటు) శ్రీ టి. రామయ్య (సికింద్రాబాదుమార్కెటు) శ్రీ లక్ష్మణ్ సింగ్ (కూరగాయల మార్కెట్లు), శ్రీ బాలకిషన్ (పళ్ల మార్కెటు).

శ్రీరామనవమి

(రెండవపేజీ తరువాయి)

శ్రీరాముడు, సీతాదేవి అవతార పురుషులూ, భగవదంశం గల వారూ అయినప్పటికీ అతి సాధారణమైన, అత్యంత ఆదర్శవంతమైన జీవితంగడిపి జీవితంలోని కష్టసుఖాలను చవిచూసి, కష్టాలతో పోరాడిపోక, అధర్మానికి లొంగిపోక, న్యాయమార్గాన్ని విస్మరించక స్థిర సంకల్పంతో అధర్మానికి కట్టుబడి మనకు చక్కటి ఆదర్శ పురుషులుగా నిలవారు.

ఈ భౌతిక జగత్తులో వెలుగు జాడ రాక చీకటిలో కూరుకుపోయిన మనల నందరినీ ధర్మస్వరూపుడూ ఆదర్శ మూర్తి అయిన శ్రీరామచంద్రుడు రక్షించుగాక శ్రీరాముని జీవితము మనకు నేర్పిన విలువలను, మనకు అందించిన ఫలాలను ఈ పవిత్ర దినమున స్మరణకు తెచ్చుకుని నిత్యజీవితములో ఆదరించడానికి ప్రయత్నిద్దాం శ్రీ సాయిబాబా వవచించిన ప్రవచనాలను కూడా యీ సందర్భములో మనము మనసులోకి తెచ్చుకుని పాటి మానవులకు, తోటి ప్రాణికి సేవచేయడానికి పూనుకుందాం. అప్పుడే భగవానుని కరుణాధృక్కులు మనపై ప్రసరిస్తాయి.

కల్పనా లోక్: "కౌజల్"

(ఈస్ట్‌మన్ కలర్)

తా: రాజ్‌కుమార్, మీనాకుమారి, ధర్మేంద్ర, పద్మిని, హెలెన్‌కుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, తివారి ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి | దర్శకత్వం: రామ్ మహేశ్వరి

సంగీతం: రవి | పాటలు: సాహిర్

లిబర్టీ-హైదరాబాద్ | ప్రకాశ్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

నటరాజ్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

కాంప్లిమెంటరీలు పూర్తిగా రద్దుచేయబడినవి.

—హేమ ఫిల్మ్ ఎక్స్ఛేంజి (బెంగుళూర్) ధనలక్ష్మి పిక్చర్స్ వారా రిలీజ్

నేడే సా॥ 2-00 గం॥ తిరిగి ప్రారంభం



యన్. ఏ. టి. వారి

సీతారామ కళ్యాణం

(తెలుగు)

తా॥ యన్. టి. రామారావు, బి. సరోజాదేవి, గుమ్మడి, నాగయ్య, శాంతారావు, గీతాంజలి.

నిర్మాత: యన్. త్రివిక్రమరావు

మనోహర్ - సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 2-00, 5-45, 9-30 గం॥

—ఈస్టుఇండియా రిలీజ్

6వ సంయుక్త వారం

అన్నపూర్ణావారి

ఆత్మగౌరవం

నిర్మాత: దీనదయాళు | దర్శకత్వం: కె. విశ్వనాథ్

దీపక్ హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్

రోజూ 3 ఆటలు: 2-00, 5-45, 9-30

నేడే 12-15కు గొప్ప విడుదల

నిల్వలే జాలిలి కారణం మాలాసిన్హా, సంజయకుమార్ లు ప్రధానభూమికల్లో నటించగా వెన్నెల ఫిల్మ్స్ వారి లక్ష్మీకాంత్-ప్యారేలాల్ సంగీతం అందించిన జక్కుత్తుమ సమ్మేళనం.

గోల్డన్ ఫిలిమ్స్ వారి

దిల్లగి

దర్శకత్వం: ఎస్. బెనర్జి
సంగీతం: లక్ష్మీకాంత్-ప్యారేలాల్

నా: మాలాసిన్హా, సంజై, నజీమ, విజయకుమార్, జానీవాకర్.

ప్యారడైజ్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

నేటి నుండి ఆదివారము వరకు 4 ఆటలు:
మా: 12-15, 3-15, 6-30, 9-30

మరియు మోహన్ (ఘనవీర) (చిత్రమందిర్) విజయటాకీస్
కోరంగాబాద్ కర్నూలు లాహోర్

—శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

8-4-66 శుక్రవారం ఉ॥ 11-00 గంటలకు గొప్ప విడుదల

అత్యుత్కృష్టమైన సంగీతము, అనంతకరమైన నృత్యములతోకూడిన గొప్ప గాథ

వీనస్ పిక్చర్స్ (మద్రాసు)

* సూరజ్ *

(టెక్నికలర్)

నా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జానీవాకర్, జాగిర్దార్, దేవిక్, లలితాపవార్, ఆగ.

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి — దర్శకత్వం: టి. ప్రకాశరావు — సంగీతం: శంకర్-జైకిషన్

జమ్ఝుద్ మహల్ (పక్కి కండివన్డు), హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30

లైన్ క్లబ్, సికింద్రాబాద్ వారిచే 7-4-66 (మంగళవారం) ఉ॥ 9-15 గంటలకు జమ్ఝుద్ మహల్‌యందు ప్రథమ ఆట.

అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ,
148, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ రిలీజ్

శబరి రిజర్వాయర్ వల్ల ప్రయోజనం ఉండదని ఇంజనీర్ల అభిప్రాయం

హైదరాబాద్, మార్చి 31

నీటిపారుదల, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి ప్రాతిపదికగా ఈపూరు రిజర్వాయరును నిర్మిస్తున్న దృష్ట్యా గోదావరి పై నిర్మించదలచుకున్న శబరి రిజర్వాయరు వల్ల ప్రయోజనము ఉండదని రాష్ట్ర ఇంజనీర్లు అభిప్రాయము వెలిబుచ్చారు. ఈపూర్ రిజర్వాయర్‌లో శబరి రిజర్వాయరు మునిగిపోయే ప్రమాదము ఉండడమువల్ల దాని పై హైదరాబాద్ నీళ్ళారని తెలుస్తున్నది.

నిన్న శాసనసభలో శ్రీ శేషావతారం (కాం) ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి నీటిపారుదలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి సమాధానమిస్తూ పై వివరము వెల్లడించారు.

అనంతరం శ్రీ వంగా సత్యనారాయణ ఇంకా ముగ్గురు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి జవాబిస్తూ గోదావరి నీళ్ళను దెల్లాలోని రెండో పంట కోసము ముచుకుందా రిజర్వాయర్ నుండి నీటిని మళ్ళించగలమని చెప్పారు.

శ్రీ పూల సుబ్బయ్య ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి నీటిపారుదల మంత్రి సమాధానం చెబుతూ శ్రీశైలం డామ్ పాంతములో నియ్యం కొరత వర్షడలేదని చెప్పారు. మహబూబ్‌నగర్, కృష్ణా జిల్లాలనుండి అక్కడికి 2వేల క్యూటాల్ల నియ్యము పంపామని ఆయన చెప్పారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి జవాబు చెబుతూ కర్నూల్‌లో నియ్యము నిల్వలు ఆవశ్యకతకన్నా ఉన్నాయని జిల్లా ఆహార కమిటీలు వర్షడగానే వాటి పంపకము మొదలు కాగలదని హామీ ఇచ్చారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి కార్మిక మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి సమాధానము చెబుతూ చల్లపల్లి దక్కెర మిల్లు వారు వేజులోడ్డు నిఫార్సులను చాలావరకు అమలు పర్చారని, అక్కడ కార్మికులను తొలగించిన సమాచారము తమకు అందలేదని చెప్పారు.

జవాబులు పంపడంలో అధికారుల నిర్లక్ష్యం

ప్రభుత్వాధికారులు శాసనసభ్యులు అడుగుతున్న ప్రశ్నలకు పంపించే సమాధానాలు సరి ముక్తసరిగాను, నిర్లక్ష్యంగాను వుంటున్నాయని నిన్న శాసన సభలో అనేక మంది సభ్యులు విమర్శించారు.

నల్లగొండ జిల్లాలోని చందంపేట పోలీసు స్టేషనుకు చెందిన సబ్-ఇన్స్పెక్టర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి శ్రీ పై. పెద్దయ్యచేసిన ఫిర్యాదును విచారించి ఆరోపణలలో నిజములేదని తేలిందని అధికారులు పంపిన జవాబును శాసన సభలో చెల్లడించిన తరువాత పై ఉదంతం చర్చకు వచ్చింది.

హోంశాఖా మంత్రికి బదులుగా వ్యాయశాఖా మంత్రి శ్రీ పి. వి. నర్సింహారావు చెప్పిన సమాధానము ముక్తసరిగా, అస్పష్టముగా వుందని సభ్యులు అడిగినపుడు, తమకు అలాంటి జవాబు మాత్రమే అందినదని మంత్రి చెల్లడించారు.

అప్పుడు ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అసలు ఆఅధికారులు జారీచేసిన దస్తావేజు అంతా "లోగస్" అని విమర్శించారు.

దేవస్థానం ఫొటోలు తీసేందుకు 1. వేలు!

తరువాత వ్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నర్సింహారావు మరో ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నవరం దేవస్థానంలోని శారదాదేవి ఫొటో తీసేందుకు ఇంకా సరియైన వివరణలేకుండా రూ. 8.6 లక్షలు వ్యయం చేశారని. ఫొటోలు తీయడానికే రూ. 12వేలు ఖర్చు అయినట్టు ఆయన వాపోయారని చెల్లడించారు. ప్రస్తుతము ఆలయం దర్శనార్థం తెరుచుకున్నది.

తూర్పు గోదావరిజిల్లా పాడేరు రామంలోని ప్యాదవరి ధర్మశాలఆవరణం ఒక లక్ష రూపాయలు అవుతే రూ. 58 వేలు మేనేజింగ్ ట్రస్టీ దుర్వినియోగ పరిచారని, అతనిని అరెస్టు చేయడం జరిగిందని మంత్రి మరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

పిల్లవాడి గల్లంతుపై శ్రీ వావిలాల సమాచారము

కృష్ణా జిల్లాలోని ఒక గ్రామంలో ఏడ్వ తరగతి చదువుతున్న 8 సం॥ పిల్లవాడు, అతని సోదరి వెళ్ళారని, ఆ తర్వాత ఆ పిల్లవాడు తిరిగిరాలేదని, రెండు రోజులతర్వాత తల్లిదండ్రులు పోలీసు ఇతు ఫిర్యాదుచేయగా, అతను నక్కడా దొరకలేదని పోలీసులు చెప్పి ఎట్టు నిన్న శాసనసభలో ఒక సంఘటనకు వివరాలు తెలుపుతూ శ్రీ పి. వి. నర్సింహారావు చెల్లడించారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య ఈ సంఘటన హత్యవాన్ని చెబుతూ అసలు పిల్లవాడిని ఎత్తుకపోవడంలోనే పోలీసుల లోపం వుందని ఆరోపించారు తల్లిదండ్రులు జిల్లాపోలీసు అధికారులకు, మంత్రి, ముఖ్యమంత్రి ఫిర్యాదుచేసినా తగ్గ చర్యతీసుకోలేదు తరువాత ప్రధాన మంత్రి వారు వ్యాయగా ప్రధాని రాష్ట్రపర్యటనప్పుడు చర్య తీసుకోడం జరిగిందని పిల్లవాడు సజీవంగా వున్నాడని, పోలీసులకు అతని ఆచూకీ తెలుసునని ఆయన చెప్పారు.

అప్పుడు వ్యాయశాఖమంత్రి వివరాలు దయతోచెరితే సరియైన చర్య తీసుకొంటానని శ్రీ వావి లను కోరారు.

శాసనసభలో అతివాద కమ్యూనిస్టుల నిర్బంధ ప్రస్తావన

పార్టీప్రయోజనానికై ఈచర్య గైకొనలేదని డా. చెన్నారెడ్డి సమాధానం

హైదరాబాదు, మార్చి 30

అతివాద కమ్యూనిస్టులను విడుదల చేయాలని నేడు శాసనసభలో కమ్యూనిస్టు సభ్యులు కోరారు.

ఆపరేషన్ విజయ్ బిల్లుమీద నేడు చర్చ జరిగింది. బిల్లులను సభవారు ఆమోదించారు.

నిన్నటే విడుదలైవచ్చిన అతివాద కమ్యూనిస్టు సభ్యులు శ్రీ యస్.ఆర్. దాట్ల ప్రసంగిస్తూ, భారత-చైనా సంబంధాలు శాంతి ఆరెస్టు అయినపుడు ఎలాఉన్నాయో నేడూ అలాగే వున్నాయని అరెస్టు చేయటం, విడుదల చేయటంలో ప్రభుత్వ విధానం తమకు అర్థం కావటంలేదని అన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వం విఫలమవుతున్నదని, ఈవిధతను కప్పిపుచ్చుకొనుటకు అరెస్టులూ, డిటెన్షన్లూ అమలు జరుపుతున్నదని శ్రీ దాట్ల అన్నారు.

డిటెన్షన్‌లోఉన్న కమ్యూనిస్టులను విచారించండి, లేదా వదలివేయండి అని శ్రీ తమ్మారెడ్డి సుబ్బారావు సూచించారు.

అతివాద కమ్యూనిస్టుల అరెస్టు, డిటెన్షన్ వల్ల ప్రభుత్వ సొమ్ము దుబారా కావటంతప్ప అరెస్టు ప్రయోజనమూ లేదని మితవాద కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ గోవిందరావు అన్నారు.

ఈఆర్థికసంవత్సరంనుండే తెలుగును అధికారభాషగా వాడటం ప్రారంభించాలని శ్రీ వావిలాల సూచించారు.

అతివాద కమ్యూనిస్టులు తమవద్ద ఉన్న సమాచార బలంతోనే నిర్బంధించామని, అంతేగాని, ఇందులో రాజకీయ స్వార్థం ఇమిడిలేదని చర్చకు సమాధానం చెబుతూ, డా. చెన్నారెడ్డి వివరించారు.

లోకసభలో గందరగోళం

న్యూఢిల్లీ, మార్చి 30

బస్తర్ సంఘటనపై బాయిదా తీర్మానాన్ని స్పీకర్ నేడు లోకసభలో ప్రతిపాదించవ్యవందున సభ్యులు గోలచేయగా లోకసభ సమావేశము అసంపూర్తిగానే ముగించబడినది.

ముగ్గురు ఎస్. ఎస్. పి. సభ్యులు ఆర్ ఎస్. యాదవ్ కృష్ణ నట్నాయక్ మధులిమాయె తమ తీర్మానాన్ని అనుమతించవలసి సభాకార్యకలాపాలను కొనసాగనివ్వమని పదేపదే నినాదాలతో గోల చేశారు. స్పీకర్ మాటిమాటికి పదేపదే విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయింది. స్పీకర్ దీనిపై సభ్యులను అయిదు నిమిషాలపాటు వెళ్ళిపోవలసిందిగా ఆజ్ఞాపించారు. ఈ ముగ్గురు రెండు బాలాల వరకు సభకు హాజరుకాలేదని సభ వాయిదా పడినది. శ్రీ సత్యనారాయణసింగ్ ప్రతిపాదించిన తీర్మానం ఆమోదించబడినది. అప్పటికి వారు వెళ్ళిపోవడం మార్షల్ పిలువబడినారు. మార్షల్ ప్రయత్నం ఫలించలేదు. ఈ లోగా మరి కొందరు ప్రతిపక్షసభ్యులు ఇలా ప్రయోగం చేయరాదని తమనుకాల్చి చంపినా సరేనని గోలచేయ ప్రారంభించారు. ఈ స్థితిలో స్పీకర్ సభను నేటికి వాయిదా వేశారు.

ఇండియాకు 85 లక్షల టన్నుల ఆహారధాన్యాలు

వాషింగ్టన్, మార్చి 30

85 లక్షలటన్నుల ఆహార ధాన్యాలను ఇతరసరుకులను భారతదేశంలో వర్షడనున్న తీవ్రక్షామ ప్రమాదాన్ని నివారించుటకు రవాణా చేయుటకు అనుమతించవలసినదిగా ప్రసిడెంట్ జాన్సన్ యు ఎస్. కాంగ్రెస్‌ను కోరారు.

శ్రీమతి గాంధి న్యూయార్క్ ప్రయాణం

వాషింగ్టన్, మార్చి 30

ప్రసిడెంటు జాన్సన్‌తో రెండు రోజులు సంప్రదించిన మీదట భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు న్యూయార్క్‌కు వెళ్ళారు.

విలువైన ఎరువుల అమ్మకం సవరణ ప్రకటన

నల్లరేగడి ట్యాంకునుండి ఎరువుల అమ్మకం వేలం గురించి 30-3-66 పత్రికలో ప్రచురించిన వేలం అమ్మకం నోటీసు వివరం వేలం అమ్మకం తేదీని 7-4-1966 గురువారం సా॥ 3-0 గం. పొడిగించనైనది.

కె. ఎస్. వెంకటాచార్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
డైనేజ్ డివిజన్, యస్.సి.హెచ్.

ప్రకటన

హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములలోను మహారాష్ట్రలో కొంత భాగములోను మా నీఫా కస్టమర్లకు హైదరాబాద్, గోషామహాల్ రోడ్‌లోని మెసర్స్ నీఫా టాకీస్ మా ఏజంట్లుగాలేరు. ఎవరయిన వారితో వ్యవహారములు నడిపేవారు కష్టనష్టములకు మాదే బాధ్యత వహించవలెను.

సేల్స్ అండ్ సర్వీస్ ఆఫీసర్,
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్,
హైదరాబాద్ ఆంధ్ర

బుకింగ్‌కు గొప్ప ఆకర్షణ

రేపే మా॥ 12-30 గం. గొప్ప విడుదల

ముంతాజ్ మిమ్ములను ఆనందమయ సముద్రంలో ముంచివేయును

కైట్ ఫిలిమ్స్ వారి

లడ్డా లడ్డి

దిరెక్షన్: గా॥ జేంద్రకిషన్

సంగీతం: మదన్ మోహన్

నా॥ కిశోర్ కుమార్, ముమ్తాజ్, ఎ.కె.కోహార్, రాజ్ మెహ్రా, టున్‌టున్, లీలామిశ్రా, భగవాన్, లక్ష్మీఛాయ.

దిల్ షాద్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

రేపటినుండి ఆదివారం (3-4-66) వరకు 4 ఆటలు:
మా॥ 12-30, 3-30, 6-30, 9-30

మరియు మార్కండేయ-వరంగల్

—ఫిలిమ్స్ అండ్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్

అసాధారణ ప్రకటన: తేదీకై నిరీక్షించండి

సాగర్ (హైదరాబాద్) - కమల్ (హైదరాబాద్) - అంజలి (సికింద్రాబాద్) - లక్ష్మీటాకీస్ (వరంగల్)

చలన చిత్రకళ ఆదినుండి అపారానుభవం పొందిన దర్శకుడు మనోజ్ఞసంగీతంతో అగణితాగణంతో అందాలనూ సాహసాలనూ వినోదాలనూ ముప్పేటలుగాకూర్చి అందిస్తున్న మనోహర రసాత్మక చిత్రం

నా॥ యన్ టి రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, భానుమతీదేవి, యల్. విజయలక్ష్మి, ముక్కామల, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రాజబాబు, రోజారమణి.

Edited printed and published by K. Masthan Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.)